# కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న చర్లపల్లి డివిజన్ వీఎన్‌రెడ్డి నగర్ కాలనీవాసులు

చర్లపల్లి, డిసెంబర్ 21 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్, వీఎన్‌రెడ్డినగర్‌కు చెందిన కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే పలు కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రతిపాదనలు తయారుచేసి నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. డివిజన్‌లలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, వీఎన్‌రెడ్డినగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షుడు రామిరెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, కోశాధికారి రమేశ్‌చౌదరి, నాయకులు బుచ్చిరెడ్డి, లక్ష్మణ్ సింగ్, బాల్‌రాజు, చీర్ర శ్రీనివాస్‌రెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.

# క్రిస్మస్‌ను ఘనంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే మర్రి



యాప్రాల్‌లోని ఫెయిత్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 21: క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ ,యాప్రాల్‌లోని ఫెయిత్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలపట్ల ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో క్రైస్తవులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీనాఉపేందర్ రెడ్డి, పాస్టర్ నందకుమార్, లియోనార్డ్, ఉపేందర్ రెడ్డి, అల్వాల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జీవకన్, మాజీ కౌన్సిలర్ డోలి రమేశ్, జీకే హన్మంతరావు, మధుసూదన్ రెడ్డి, కరంచంద్, పరమేశ్, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కాప్రా, డిసెంబర్ 21: కాప్రాలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు సర్వేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యప్ప, కృష్ణమూర్తి, సత్యనారాయణ, బసవిరెడ్డి, పవన్, ప్రవీణ్ కుమార్, శంకర్‌రెడ్డి, ప్రసాద్, నాగమణి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## కురుమలు చైతన్యం కావాలి



ఉప్పల్, డిసెంబర్ 21 : కురుమలు చైతన్యం పొంది, అన్నిరంగాల్లో రాణించాలని కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగె మల్లేశ్ కురుమ, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు రేవు కృష్ణయ్య తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆలేరు శాసన సభ్యులుగా గెలుపొందిన బీర్ల అయిలయ్య సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఉప్పల్ బీరప్పదేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..ఎన్నో ఏళ్లుగా కురుమలకు ప్రాధాన్యత దక్కడం లేదని, రాజకీయంగా కురుమలు ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో చౌదరపల్లి పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం

ఉప్పల్, డిసెంబర్ 21 : ఉప్పల్ కురుమ సంఘం నాయకులు గురువారం పేద కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈమేరకు ఉప్పల్‌లోని కోడనాగులు భారతమ్మ ఆర్థికస్థితి ఇబ్బందిగా ఉండటంతో అంత్యక్రియల కోసం కురుమ సంఘం ప్రతినిధులు అండగా నిలిచారు. కుటుంబానికి అండగా నిలిచిన కురుమ ప్రతినిధులకు సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు కురుమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు సముచితస్థానం కల్పించాలి

ఉప్పల్, డిసెంబర్ 21 : ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు సముచిత గుర్తింపు కల్పించాలని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సంచార పీఠం, పీఠాధిపతి శ్రీవాసవి అమ్మవారి ఉపాసకుడు బండారు లక్ష్మీనారాయణ గుప్తా అన్నారు. ఉప్పల్‌లో ఆర్యవైశ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు సముచితస్థానం కల్పించాలన్నారు. ఆర్యవైశ్యులకు ఎమ్మెల్సీని కేటాయించి, మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. డీజీపీగా రవిగుప్తాకు పోస్టింగ్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రెండు సీట్లు కేటాయించాలన్నారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పేద ఆర్యవైశ్యులను ఆదుకోవాలని కోరారు. 21 శాతం ఉన్న ఆర్యవైశ్యులకు సరైన గౌరవం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత, సైబర్‌క్రైమ్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

ఉప్పల్, డిసెంబర్ 21 : నాచారంలోని రాఘవేంద్రనగర్ జాన్సన్ గ్రామర్ పాఠశాలలో 'మహిళల భద్రత, సైబర్‌క్రైమ్'పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాచకొండ ఉమెన్ సేఫ్టీ అండ్ సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశం హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వేధింపులు, బెదిరింపులు, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ ఫైనాన్షియల్ మోసాలు, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా నేరాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలను పేర్కొన్నారు. ఇలాంటి నేరాలు జరిగినప్పుడు చేయాల్సిన విధులను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై రాజు, కమలాబాయి, సిబ్బంది యాదగిరి, శిల్ప, లక్ష్మణాచారి పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి ..

రామంతాపూర్, డిసెంబర్ 21 : హబ్సిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతూ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి గురువారం వినతి పత్రం సమర్పించారు. డివిజన్‌లోని రాంరెడ్డినగర్‌లో 8 నెలల నుండి ట్రంక్‌లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఎస్ఎన్‌డీపీ పనులు త్వరగా జరగడం లేదన్నారు. సాయిచిత్రానగర్ యూజీడీ పనులు , పెద్ద చెరువు బండ్ మీద సుందరీకరణ పనులు పూర్తి చేయాలని మేయర్‌ను కోరారు. త్వరలోనే పనులు పూర్తి చేసేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వామివారి తిరు కల్యాణోత్సవం..



అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి తిరు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వంశ పారంపర్య చైర్మన్ రాజ సంజయ్ గోపాల్ సెంచర్, రమేశ్, వెంకట్రామిరెడ్డి, శివరామకృష్ణ, సురేందర్‌రెడ్డి, రాము, నాగేశ్, విజయ సారథి, శ్రీనివాస్, రమణ, గోపాల్ పాల్గొన్నారు. – మల్కాజిగిరి, డిసెంబర్ 21

## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 21: జాతీయ మెగా లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నేరేడ్‌మెట్ ఎస్సై చంద్రశేఖర్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాజీ మార్గమే..రాజ మార్గం అని ఈనెల 21నుంచి 30 వరకు మెగా లోక్ అదాలత్ జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు పంతాలకు పట్టింపులకు పోకుండా, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కేసులను రాజీ చేసుకోవాలని కోరారు. ఈ అదాలత్‌లో పాత కేసులు, సవిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్యాభర్తల పంచాయితీలు, బ్యాంక్ రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కోట్లాటలు, తదితర కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.

# లయన్స్ క్లబ్‌ల కృషి అభినందనీయం

చర్లపల్లి, డిసెంబర్ 21 : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్‌లు చేస్తున్న కృషి అభినందనీయమని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ (ఎల్‌సీఐఎఫ్) చైర్‌పర్సన్ బ్రియాన్ ఈ శీహాన్ పేర్కొన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ బీఎన్‌రెడ్డినగర్‌లో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320సీ, లయన్స్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, గోల్డెన్ జూబ్లీ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొంపెల్ల లయన్స్ డయాలసిస్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రాజెక్ట్ భవనాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320సీ గవర్నర్ కట్టంగూర్ హరీశ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320సీ తరపున పదివేల అమెరికన్ డాలర్ల చెక్కును ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320సీ గవర్నర్, ప్రిసైడింగ్ అధికారి కట్టంగూర్ హరీశ్‌రెడ్డి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, ఎల్‌సీఐఎఫ్ ట్రస్టీ విజయ్‌కుమార్, రాజు, మంద సురేశ్, సునీల్‌కుమార్, నరేందర్‌రెడ్డి, మోహన్ రావు, దీపక్ భట్టాచార్య, వెంకటనారాయణరెడ్డి, కృష్ణప్రసాద్, ఇన్నారెడ్డి, డాక్టర్ లక్ష్మీమూర్తి, డయాలసిస్ కేంద్రం చైర్మన్ భాస్కర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఏవీఆర్ దత్తు, ఆవుల గోపాల్‌రావు, రమేశ్, లక్ష్మణ్, బాలలింగం, మాజీ కార్పొరేటర్ లయన్ పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, రూపారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉపరాష్ట్రపతిపై మిమిక్రీ చేసినందుకు బీజేపీ నిరసన

నేరేడ్‌మెట్, డిసెంబర్ 21: ఉప రాష్ట్రపతిని అనుకరిస్తూ పార్లమెంట్ ప్రాంగణంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపీ కల్యాణ బెనర్జీ మిమిక్రీ చేయడాన్ని మల్కాజిగిరి బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. విపక్ష సభ్యుల ప్రవర్తన పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు మద్దతు ప్రకటిస్తూ .. కాంగ్రెస్ ఎంపీ మాటలకు నిరసనగా గురువారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. ఉపరాష్ట్రపతికి కాంగ్రెస్ ఎంపీ కల్యాణ బెనర్జీ వెంటనే క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్, మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్, కన్వీనర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాలలింగం, నవీన్, ఓబీసీ కార్యవర్గ సభ్యుడు తాళ్ల గోపాల్ కృష్ణయాదవ్, వెంకటేశ్, రమేశ్‌గౌడ్, రామకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఇండస్ట్రీ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరం

రామంతాపూర్, డిసెంబర్ 21 : భారత దేశంలో ఇండస్ట్రీ అభివృద్ధి కావాలంటే ప్రభుత్వ సహకారం అవసరమని జనసమితి అధ్యక్షుడు ప్రొ .కోదండరాం అన్నారు. గురువారం ఉప్పల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఆడిటోరియంలో తెలంగాణ వెబాఫ్సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఉత్తంరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
CRL.P. NO. 9836 OF 2023
BETWEEN:
1. Kokkati Laxmi @ Laxmamma, W/o Late K. Rajaiah, Aged 72 yrs, Occ: Housewife, R/o Sitharampur, Old Bowenpally, Secunderabad.
2. Pilley Divya W/o Prakash, Aged 38 yrs, Occ: Housewife, R/o Sitharampur, Old Bowenpally, Secunderabad.
3. Pilley Prakash S/o Late Punga Rao, Aged 42 yrs, Occ: Security Hob, R/o Sitharampur, Old Bowenpally, Secunderabad.
4. Rajini W/o Utham Kumar Aged 40 yrs, Occ: Pvt Employee, R/o Plot No. 86, Anandh Nagar, New Bowenpally, Secunderabad.
...Petitioners/Accused
AND
1. The State of Telangana, Rep by Public Prosecutor, High court of Telangana, Hyderabad.
2. Kokkati Suguna W/o Raju, Aged 38 yrs, Occ: Housewife,R/o H.No. 4-2-50/3, Ambedkar Nagar, Nacharam, Uppal, Medchal Dist.
...Respondent/Defacto complainant
NOTICE
TO,
Kokkati Suguna W/o Raju, Aged 38 yrs, Occ: Housewife, R/o H.No. 4-2-50/3, Ambedkar Nagar, Nacharam, Uppal, Medchal Dist.
(Respondent No.2)
Please take notice that the above named petitioners have filed the criminal Petition to quash the proceedings in C.C. No. 9674 of 2021 pending before the Court of Hon'ble I Addl. Junior Civil Judge – cum – V Addl. Metropolitan Magistrate., Medchal- Malkajgiri District, at LB Nagar whereas the Hon'ble court was pleased to order notice to you i.e., Respondent No.2, as such you are hereby directed to appear before the Hon'ble High court for the state of Telangana, At Hyderabad on 03-01-2024 at 10:30 AM, either in person or through your counsel, failing which orders will be passed in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- **Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar, & Vennamraj Pranay Kumar,** Advocates,
off: "VENNAMRAJ ASSOCIATES" 110 & 111, 1ST FLOOR, JADE ARCADE, M.G. ROAD, PARADISE CIRCLE, SECUNDERABAD.
Hyderabad Date: 21-12-2023